శకునాలు రెండురకాలు. శుభ శకునాలు, అశుభ శకునాలు. ఏ పని ప్రారంభించినా శుభ శకునం చూసుకొని ప్రారంభించాలంటారు పెద్దలు. అశుభ శకునం ఎదురైతే ఆ పని అసంపూర్ణంగా ముగుస్తుందని పెద్దల నమ్మకం. పూర్వ కాలం నుండి ప్రస్తుత ఆధునిక కాలం వరకు ఈ శకునాలను చాలామంది ప్రాధాన్యతనిస్తూనే ఉన్నారు. మరి ఆ శుభాశుభ శకునాలేంటో ఈవారం తెలుసుకుందాం...

## జాతకం

# శకున ప్రకరణము



### శుభ శకునాలు...

కన్య, ముత్తైదువు, వేశ్య, పెళ్ళి ఊరేగింపు, ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుడగు శూద్రుడు, పండ్లు, పువ్వులు, మంగళవాయిద్యములు, ఛత్రచామరములు, ఏనుగు, గుఱ్ఱము, పూర్ణకుంభము, చెఱుకు, పాలు, అన్నము, పెరుగు, ఆవు, బియ్యము, కల్లుకుండ, మాంసము, పొగలేని నిప్పు, తేనె, చలువ వస్త్రాలు, అక్షతలు, వీణ, మృదంగం, శంఖం, నల్లకోతి, భ్రమరము, తెల్లని వస్తువులు, కుక్క చెవి విదల్చుట, వధూవరులు, ఘంటానాదం, జయశబ్దము, మంగళ వస్తువులు, ఎదురుగా మృదువైన శీతల వాయువులు వీచుట లేదా వెనుక నుండి ప్రయాణానికి అనువైన గాలులు వీచుట, తెల్లని వృషభము, అద్దము మొదలైనవి ఎదురుపడిన శుభప్రదము.

### అశుభ శకునాలు...

వితంతువులు, జుట్టు విరబోసుకున్నవారు, జుట్టులేనివారు, ఒంటి బ్రాహ్మణుడు, ముగ్గురు వైశ్యులు, జంటశూద్రులు, కషాయబట్టలు కట్టినవారు, పాము, కొత్తకుండ, నూనె, కట్టెలమోపు, ముష్టివాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, గుడ్డివాడు, రోగి, కుంటివాడు, రజస్వల, గర్భిణీస్త్రీ, ఉప్పు, బొగ్గులు, రాళ్ళు, ఆమేధ్యం, నువ్వులు, మినుములు, గొఱ్ఱెలు, నపుంసకులు, పిల్లి, పంది, దూది, మజ్జిగ, బూడిద, కురూపి, చెడు జంతువులు, ఆయుధమును ధరించినవాడు, విరోధి, ఒకే తుమ్ము, ఏడుపు వినుట, అకాల వర్షము, అపానవాయువు విడుచుట, ముక్కు చీదుట, బల్లిపడుట, ఊక, కలహము, చెడుమాట, వెళ్ళవద్దని కోరుట, భోజనము చేయమని అడుగుట, సిద్ధవస్తువులు, జారుట, దెబ్బతగులుట, తొట్రుపడుట, మనసు కీడు శంకించుట, ఆరోగ్యము లేకుండుట, గుడ్లగూబ అరచుట, కోతి ఎదురుగా వచ్చిన, ఎక్కడికి వెళ్తున్నారు అని ప్రశ్నించుట, నేను కూడా వస్తాను అని చెప్పుట ఇవన్నీ అశుభ శకునాలు.

### ముఖ్య గమనిక...

అశుభ శకునాలు ఎదురైన వెంటనే ఇంట్లోకి వెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కొని పన్నెండు పర్యాయాలు నీళ్ళు పుకిలించి ఊయవలెను. తలపై నీరు చల్లుకొని... కళ్ళు నీళ్ళతో తుడుచుకొని కూర్చుని కొంచెము నీటిని త్రాగి ఇష్టదైవమును ప్రార్థించి, తదుపరి మరియొక శుభ శకునమును చూసుకొని ప్రయాణం చేయవలెను. ప్రయాణమునకు బయలుదేరునప్పుడు 'ఎక్కడికి?' అని గానీ, 'ఎప్పుడు వస్తావు?' అని గానీ, 'నేనూ రానా?' అని గానీ ఎవరూ అడుగరాదు. ప్రయాణమై వెళ్ళిన వెంటనే ఇల్లు కడుగుట, ఇల్లాలు తలస్నానం చేయుట దరిద్రానికి కారణాలు.



డా. ఈదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

నా పేరు కేమ కిరణ్‌కుమార్. పుట్టినతేది: 27-08-1986. సమయం: ఉదయం 9 నుండి 10 గంటల మధ్యలో (ఖచ్చితంగా తెలియదు). జన్మస్థలం: చిట్యాల (నల్గొండ జిల్లా). నేను బీ.టెక్., ఎంబీఏ పూర్తిచేశాను. కానీ ఇంతవరకు ఉద్యోగం దొరకలేదు. నాకు ఎప్పుడు ఉద్యోగం లభిస్తుంది. నా భవిష్యత్తు ఎలా ఉంటుంది తెలపండి.

– కిరణ్‌కుమార్ (ఈమెయిల్ ద్వారా)

బాధక స్థానంలో రాహు దశ నడుస్తున్నది. ఇది వెళ్లే వరకు ఇబ్బందులున్నాయి. 2016 నుంచి చక్కని సమయం. 2012 నవంబర్ తరువాత ఉద్యోగ సూచన. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

- ఎడమచేతి మధ్యవేలికి డైమండ్ (11 సెంట్లు) ధరించండి.
- ఈశాన్యం, నైఋతి ద్వారాలు లేని ఇల్లు మీకు మంచిది.
- రాహు, శని, గురు జపం అవసరం.
- ప్రతి బుధ, గురువారాల్లో నవగ్రహ దేవాలయ సందర్శన.

★★★

మేడమ్ నాకు వివాహం ఎప్పుడు జరుగుతుంది. జీవితం ఎలా ఉండబోతుంది. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా? రాదా? జాతకంలో ఏవైనా సమస్యలుంటే పరిహారాలు సూచించ మనవి. పుట్టినతేది: 19-11-1983, సమయం: సాయంత్రం 5 గం॥. జన్మస్థలం: నరసారావుపేట.

– ఎస్. లక్ష్మీ లావణ్య, నరసారావుపేట

2012 మే నుంచి 2014 మార్చిలోగా వివాహ సమయం. ఉద్యోగానికి సంబంధించి కూడా ఇదే సరైన సమయం. ఈ క్రింది పరిహారాలు తప్పకుండా పాటించండి.

- చేతికి నీలం లేదా పగడం ఉంటే తీసెయ్యండి.
- ఉంగరం వేలికి కెంపు, పుష్యరాగం కలిపి ధరించండి.
- పశ్చిమ ముఖం పనికిరాదు.
- ప్రతి శనివారం దేవాలయ సందర్శన.
- కుజ, శని జపాలు అవసరం.
- వీలైనన్ని సార్లు అమ్మవారికి కుంకుమ పూజ చేయించండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ......................

పుట్టిన వూరు (మండలం) : ..............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com